# సర్వబంధనాలనుండి ముక్తిఅయ్యేయుక్తి...... 30-1-79

సర్వ బంధనాల నుండి ముక్తి నిచ్చే ముక్తేశ్వరుడైన శివబాబా త్రికాలదర్శి, సాక్షి దృష్టి పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా సర్వ స్నేహి, ప్రియమైన పిల్లలను చూసి హర్షిస్తున్నారు. ఎలాగైతే బాప్‌దాదా దూరదేశం నుండి పిల్లలను కలుసుకోవటానికి వస్తున్నారో అలాగే పిల్లలు కూడా దూర దేశం నుండి బాబాను కలుసుకునేటందుకు వస్తున్నారు. ఈ అలౌకిక కలయిక అంటే బాబా మరియు పిల్లల కలయిక మొత్తం కల్పంలో ఈ సంగమయుగంలోనే జరుగుతుంది. ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు. బాప్‌దాదా పిల్లలందరి విశేష ధారణలను చూస్తున్నారు. వినటం అయితే జన్మ జన్మాంతరాల నుండి వింటున్నారు కానీ ఈ అలౌకిక జన్మలో అంటే బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత - ధారణా స్వరూపంగా అవ్వటం. కనుక బాప్‌దాదా ఫలితాన్ని చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డ కర్మ చేసే ముందు త్రికాలదర్శి స్థితిలో స్థితులై మూడు కాలాలను తెలుసుకునే వారిగా అయ్యి కర్మ యొక్క ఆది, మధ్య, అంత్యాలను తెలుసుకుని కర్మ చేస్తున్నారా మరియు కర్మ చేసే సమయంలో సాక్షి దృష్టితో పాత్రను అభినయిస్తున్నారా? ఇలా పాత్రను అభినయించేవారు వర్తమానంలో మరియు భవిష్యత్తులో కూడా పూజ్య స్వరూపంగా అయ్యి అనేక ఆత్మల ముందు ఉదాహరణ రూపంలో అవుతారు. త్రికాలదర్శి, సాక్షి దృష్టి మరియు ఉదాహరణ రూపం. ఈ మూడు స్థితులలో ఇప్పుడు ఎక్కడి వరకు చేరుకున్నారు? సాకార బాబాని ఎలా చూసారో అలా బాబాను అనుసరిస్తున్నారా? ప్రతి కర్మ త్రికాలదర్శిగా అయ్యి చేస్తే ఎప్పుడు ఏ కర్మ వికర్మగా అవ్వదు. సదా సుకర్మలే జరుగుతాయి. త్రికాలదర్శిగా అవ్వని కారణంగానే వ్యర్థ కర్మ లేదా పాప కర్మ జరుగుతుంది. అలాగే సాక్షి దృష్టిలో ప్రతి కర్మ చేస్తే ఏ కర్మ బంధనలో చిక్కుకుని కర్మ బంధనీ ఆత్మగా అవ్వరు. కర్మ ఫలం శ్రేష్టంగా ఉన్న కారణంగా కర్మ సంబంధంలోకి వస్తారు కానీ కర్మ బంధనలోకి రారు. సదా కర్మ చేస్తూ కూడా అతీతంగా మరియు బాబాకి ప్రియంగా అనుభవం చేసుకుంటారు. ఇటువంటి ఆత్మలు ఇప్పుడు కూడా అనేకాత్మల ముందు ఉదాహరణగా అవుతారు. వీరిని చూసి అనేకాత్మలు కూడా కర్మయోగిగా అయిపోతారు. మరియు భవిష్యత్తులో కూడా పూజ్యనీయంగా అవుతారు. ఇలా బాబా సమానంగా అయ్యారా? బంధన ముక్త ఆత్మగా అయ్యారా? సర్వ సంబంధాలు బాబాతో జోడించటం అంటే సర్వ బంధనాల నుండి ముక్తి అవ్వటం. అనేక జన్మల యొక్క, అనేక రకాల బంధనాలను సమాప్తి చేసుకునే సహజ సాధనం - బాబాతో సర్వ సంబంధాలు జోడించటం. ఒకవేళ ఏ బంధన అయినా అనుభవం అవుతుంది అంటే దానికి కారణం బాబాతో సంబంధం లేదు. బాప్‌దాదా ఫలితాన్ని చూస్తున్నారు- ఇప్పటి వరకు ఎవరెవరు బంధనయుక్తులుగా ఉన్నారు అని. దేహ బంధనకు కారణం- ఆత్మ యొక్క సంబంధం బాబాతో జోడించబడి లేదు. బాబా స్మృతి మరియు ఆత్మ స్మృతి ధారణ అవ్వలేదు. మొదటి పాఠమే కచ్చాగా ఉంది. సెకనులో దేహానికి అతీతంగా అయ్యే అభ్యాసం సెకనులో దేహ బంధన నుండి ముక్తి చేస్తుంది. స్విచ్ వేయగానే భస్మం అయిపోతుంది. ఎలాగైతే వైజ్ఞానిక సాధనాల ద్వారా కూడా వస్తువు ఒక్క సెకనులో పరివర్తన అయిపోతుందో అలాగే శాంతి శక్తి ద్వారా, ఆత్మిక సంబంధం ద్వారా బంధనాలు సమాప్తి అయిపోతాయి. ఇప్పటికి ఇంకా మొదటి స్థితి అయిన దేహ బంధనలో ఉంటే ఏమంటారు?


Created by Universal Document Converter

ఇప్పటి వరకు ఇంకా మొదటి తరగతిలోనే ఉన్నారా? ఎలాగైతే విద్యార్థులు కూడా చదువులో బలహీనంగా ఉంటే అనేక సంవత్సరాలు ఒకే తరగతిలో ఉంటారు. అలాగే ఆలోచించండి, ఈశ్వరీయ చదువు యొక్క అంతిమ సమయం నడుస్తుంది. ఇప్పటికి దేహ సంబంధాలు అనే మొదటి తరగతిలోనే ఉంటే ఆ విద్యార్థిని ఏమంటారు? ఏ వరుసలోకి వస్తారు? పొందేవారి వరసలోకి వస్తారా లేదా చూసేవారి వరసలోకి వస్తారా? ఇప్పటి వరకు ఇంకా మొదటి తరగతిలోనే కూర్చోలేదు కదా? పరధర్మంలో స్థితులవ్వటం సహజమా లేక స్వధర్మంలో స్థితులవ్వటం సహజమా? స్వధర్మం అంటే ఆత్మిక స్వరూపం. పరధర్మం అంటే దేహ స్వరూపం. ఏది సహజంగా అనుభవం అవుతుంది? మీ పేరు సహజ రాజయోగి అని. అలా అనుభవం అవుతుందా లేక పేరు మరియు పనిలో తేడా వస్తుందా?

రెండవ నెంబర్ బంధన - మనసా బంధన. ఈ మనస్సు యొక్క బంధనాన్ని తొలగించుకునే సాధనం - సదా మన్మనాభవ. ఈ మొదటి మంత్రాన్ని సదా జీవితంలో అనుభవం చేసుకుంటున్నారా? సదా ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు అనే మొదటి ప్రతిజ్ఞను నిలుపుకోవటం అంటే మనస్సు యొక్క బంధనాల నుండి ముక్తి అవ్వటం. మొదటి ప్రతిజ్ఞ నిలుపుకోవటం వస్తుందా? చెప్పటం వస్తుందా లేక నిలుపుకోవటం వస్తుందా? నిలుపుకోవటం అంటే పొందటం. దీనిలో కూడా పరిశీలించుకోండి. ఎంత వరకు బంధన ముక్తిగా అయ్యాను? అని. సదా సర్వ ఆకర్షణలకి అతీతంగా ఒకే సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉన్నారా? ఏకీరసంగా ఉన్నారా? అచంచలంగా ఉన్నారా లేక చంచలంగా అయిపోతున్నారా? ఇప్పటి వరకు ఇంకా చంచలంగా ఉంటే ఏమి అంటారు? ఇప్పటి వరకు చిన్న పిల్లలుగా ఉన్నారు కానీ ఇప్పుడు స్థితి వానప్రస్త స్థితికి వచ్చేసింది.ఇటువంటి స్థితిలో ఈ చంచలత ఏమిటి! చిన్నతనం యొక్క స్థితి బావుంటుందా? బ్రాహ్మణ జన్మ యొక్క మాష్టర్ సర్వశక్తివాన్ అధికారం పొందారు. ఆ అధికారం ముందు ఈ దేహం యొక్క లేదా మనస్సు యొక్క బంధన ఉంటుందా? ప్రత్యక్ష అనుభవం ఏమిటి? సదా ఈ మూడు విషయాలను స్మృతిలో ఉంచుకోండి. త్రికాలదర్శి, సాక్షి దృష్టి మరియు వాటికి ఫలితంగా విశ్వం ముందు ఉదాహరణ రూపం. ఈ స్థితి సదా జ్ఞాపకం ఉంచుకుంటే అప్పుడు సదా బంధన ముక్తులుగా, జీవన్ముక్తికి స్థితిని అనుభవం చేసుకోగలరు. ఇప్పుడు పురుషార్థం చేసుకునే సమయం చాలా అయిపోయింది. ఇప్పుడు కొంచెంలో కొంచెం మిగిలి ఉంది. అందువలన సమయప్రమాణంగా మీ ఫలితాన్ని పరిశీలించుకోండి. బాబాని కలుసుకునే సమయం కూడా చాలా కొద్ది సమయం మిగిలి ఉంది. అందువలన ఇప్పుడు చాలా విన్నారు, వినటం అంటే వాణీ ద్వారానే ఈ బ్రాహ్మణ జన్మ తీసుకున్నారు. అందువలనే ముఖవంశావళీ అని అంటారు. జన్మ నుండి వింటూ వచ్చారు. కానీ ఇప్పుడు ఏమి చేయాలి? విన్న తర్వాత స్వరూపంగా అవ్వాలి. అందువలన అంతిమస్థితి - స్మృతి స్వరూపం. ఈ స్థితికి ఎంత వరకు చేరుకున్నారు? సీజన్ యొక్క ఫలితం ఏమిటి? వినటం మరియు కలుసుకోవటం మరియు సమానంగా అవ్వటం. స్నేహానికి ప్రత్యక్ష రుజువు - సమానంగా అవ్వటం. ఏ స్థితి అంటే బాబాకి స్నేహమో ఆ స్థితిని పొందాలి. అటువంటి స్నేహీలే కదా? సదా మీ సంపూర్ణ స్థితిని ఎదురుగా ఉంచుకోవటం ద్వారా మాయని ఎదుర్కోవటం చాలా సహజం అయిపోతుంది. బాప్‌దాదా ఇదే ఫలితాన్ని చూడాలనుకుంటున్నారు. ఈ ఫలితాన్ని ప్రత్యక్షంగా చూపించేటందుకు విశేష ధారణలను జ్ఞాపకం ఉంచుకోండి. 1. మధురత 2. నమ్రత. ఈ రెండు ధారణల ద్వారా సదా విశ్వ కళ్యాణకారిగా,


Created by Universal Document Converter

మహాదానిగా, వరదానిగా అయిపోతారు మరియు సహజంగానే స్నేహానికి రుజువు ఇవ్వగలరు. అర్థమైందా? ఇప్పుడు ఏం చేయాలో? ఇది చేయాలి మరియు కొన్ని వదలాలి కూడా! ఏమి వదలాలి? జ్ఞానీ ఆత్మగా అయిన కారణంగా భక్తి సంస్కారం, బికారీగా అయ్యి అడుక్కునే సంస్కారం మరియు కేవలం బాబా మహిమ మరియు కీర్తన చేసేటువంటి సంస్కారం, మనస్సు ద్వారా అక్కడికి, ఇక్కడికి భ్రమించటం, మీ ఖజానాలను వ్యర్థం చేసుకోవటం ఈ పాత సంస్కారాలను సదాకాలికంగా సమాప్తి చేయండి. అంటే పాత సంస్కారాల యొక్క సంస్కారం చేయండి. ఇదే వదలటం. ఇప్పుడు అర్థమైందా ఏమి చేయాలో, ఏమి వదలాలో? జ్ఞానీ ఆత్మ అంటే విజయీ. మంచిది.

**ఒక్క సెకనులో స్వపరివర్తన చేసుకునేవారికి, స్వపరివర్తన ద్వారా విశ్వ పరివర్తన చేసేవారికి, సర్వ బంధనాలతో ముక్తి అయ్యి సదా యోగయుక్తులు, జీవన్ముక్తి ఆత్మలకు, బాప్‌దాదాకి స్నేహి అంటే సమానంగా అయ్యేవారికి, సదా విజయీ రత్నాలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## మననశక్తియే మాయాజీత్‌గా అయ్యేటందుకు సాధనం ....1-2-79

మననం ద్వారా మగ్న స్థితిలో ఉండే మాస్టర్ భగవాన్
పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు....

ఈరోజు బాప్‌దాదా పిల్లల యొక్క అనేక రకాల పురుషార్థం యొక్క విధులను చూస్తూ పిల్లల యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు, బాబాని కలుసుకోవాలనే సంలగ్నత, స్నేహం యొక్క సంకల్పం, సదా సహయోగి అయ్యే కార్యంలో తత్పరులై ఉండటం, అన్ని సాంగత్యాలు వదిలి ఒకే సాంగత్యాన్ని జోడించే శ్రమను చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు కూడా మరియు వెనువెంట స్నేహం కారణంగా దయ అనిపిస్తుంది కూడా. ప్రతి ఒక్కరు తమ తమ శక్తిననుసరించి లక్ష్యాన్ని పొందేటందుకు తీవ్రవేగంలో నిమగ్నమై ఉన్నారు. వేగంగా వెళ్ళి మొదట నెంబరు రావాలి అని అందరి కోరిక ఇదే. రాత్రి పగలు ఇదే సంలగ్నతతో నడుస్తున్నారు. లక్ష్యం ఒక్కటే మరియు సంలగ్నత కూడా ఒకనితోనే ఉంది, తోడు కూడా ఒకరే; అయినా కానీ కొంతమంది మహావీరులుగా ఉన్నారు మరికొంతమంది చాలా శ్రమను అనుభవం చేసుకుంటున్నారు. కొందరు సహజ యోగులు, కొందరు పురుషార్థ యోగులు. కొందరు సర్వ ప్రాప్తి స్వరూపులు, కొందరు సర్వ ప్రాప్తిని పొందటంలో బాగా నిమగ్నమై ఉన్నారు. కొందరు మాయాజీత్‌లు, మరికొందరు మాయా విఘ్నాలతో యుద్ధం చేయటంలో నిమగ్నమై ఉన్నారు. పొందవలసినదేదో పొందాను – ఇది కొందరి మనస్సు యొక్క మాట, ఇప్పుడు పొందుతున్నాము అనేది మరికొందరి మాట. కొందరు సదా తోడుని అనుభవం చేసుకుంటున్నారు, మరికొందరు సదా తోడు పెట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఇలా చూసి శ్రమ చేసే పిల్లలపై బాప్‌దాదాకి దయ వస్తుంది. ఒకే తండ్రి యొక్క పిల్లలు ఈవిధంగా రెండు రకాలుగా ఉన్నారు, ఎందుకు? మరియు ఈ శ్రమ కూడా ఎంత వరకు? ఇది అలౌకిక జన్మ, ఈ జన్మకి వరదానం ఉంది ఎందుకంటే వరదాత ద్వారా ఈ జన్మ లభించింది ఇటువంటి వరదాని జన్మ లభించినప్పటికి ఈ జన్మలో మజాగా ఉండడానికి బదులు శ్రమలోనే గడిపేస్తే ఇటువంటి


Created by Universal Document Converter